క్లుప్తంగా

31నుంచి పీవోడబ్ల్యూ మహాసభలు



మాక్లూర్: హైదరాబాద్‌లో ఈనెల 31నుంచి సెప్టెంబర్ 2వరకు పీవోడబ్ల్యూ(ప్రగతిశీల మహిళా సంఘం) రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు నిజామాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దేశెట్టి రాధ వెల్లడించారు. ఈమేరకు సోమవారం మండలంలోని బోర్గాం(కె)లో మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి, మాట్లాడారు. సభలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని బీసీ, ఎస్సీ బాలికల వసతి గృహంలో సోమవారం అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఆరోగ్యంపై పలు జాగ్రత్తలు, సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. హెల్త్ అసిస్టెంట్ ఆనంద్, వార్డెన్ జైశబుల, షబానా పాల్గొన్నారు.

కూలిన పాఠశాల ప్రహరీ



వేల్పూర్: మండలంలోని అమీనాపూర్ గ్రామంలో యూపీఎస్ స్కూలు ప్రహరీ కూలినట్లు గ్రామస్తులు సోమవారం తెలిపారు. ప్రహరీ నిర్మించి ఏళ్లు కావడంతోపాటు నిత్యం కురుస్తున్న వర్షాలకు తడిసిపోయి కూలిపోయినట్లు తెలుస్తోంది. పాఠశాల తరగతి గదులు సైతం శిథిలావస్థకు చేరి స్లాబు పెచ్చులు ఊడపోతున్నాయని వాపోయారు. అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

హెల్మెట్ తప్పనిసరి ధరించాలి



బాల్కొండ: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని ముప్కాల్ ఎస్సై రజనీకాంత్ అన్నారు. ముప్కాల్‌లో సోమవారం ఆయన హెల్మెట్ వినియోగంపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రుద్రూర్ మండలంలో..



రుద్రూర్: మండలంలోని అంబం(ఆర్) గ్రామంలో సోమవారం ఎస్సై సాయన్న స్థానికులకు హెల్మెట్ వాడకంపై అవగాహన వివరించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలను వివరించారు. పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ల అప్పగింత

బోధన్‌రూరల్: కోటగిరి మండలంలోని జల్లపల్లి గ్రామానికి చెందిన కేతవత్ జైరాం గతంలో ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేయగా సోమవారం బోధన్ రూరల్ పోలీసులు ఫోన్‌ను రికవరీ చేసి, అందజేశారు. ఎస్సై జక్కుల మచ్చేందర్ రెడ్డి, పీఎస్ కంప్యూటర్ ఆపరేటర్(కానిస్టేబుల్) తొకల లక్ష్మన్ ఉన్నారు.

నిధులు మంజూరు



భీమ్‌గల్: మండలంలోని మెండోరా, ముచ్కూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు సీడీసీ నిధులు మంజూరు అయ్యాయి. పనులకు కాంగ్రెస్ నాయకులు సోమవారం భూమిపూజ చేశారు.

29 నుంచి ఆర్మూర్ మండలస్థాయి క్రీడలు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్ క్షత్రియ హైస్కూల్‌లో ఈ నెల 29, 30, 31 తేదీల్లో మండల స్థాయి గ్రామీణ అంతర్ పాఠశాలల క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంఈవో రాజగంగారాం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడల కన్వీనర్‌గా చేపూర్ హెచ్‌ఎం చేతన కుమారి, కోకన్వీనర్‌గా లక్ష్మీ నరసింహస్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గంగాధర్, కో–ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బ్రిజేశ్ వ్యవహరించనున్నట్లు తెలిపారు.

వైభవంగా కృష్ణాష్టమి

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా మండలాలు, గ్రామాల్లోగల వైష్ణవ ఆలయాలకు ప్రజలు తరలివచ్చి శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నైవేద్యాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో భాగంగా ఆలయాల ఆవరణలో ఉట్టిలను ఏర్పాటు చేయగా, స్థానిక యువకులు, చిన్నారులు పోటీపడి మరీ వాటిని కొట్టారు. ఆయా గ్రామాల వీడీసీల ఆధ్వర్యంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానాలు ఏర్పాటు చేశారు. అలాగే పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థినీవిద్యార్థులు కృష్ణుడు, గోపిక, రాధ వేషధారణలతో ఆకట్టుకున్నారు.



ఆర్మూర్‌లో ఉట్టికొడుతున్న చిన్నారులు



అడవిమామిడిపల్లిలో పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు



వర్ని గ్రామంలో..



వేల్పూర్‌లో..





పెర్కిట్‌లో శ్రీ కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో చిన్నారులు.. ఆర్మూర్ పట్టణంలో..



మోతె గ్రామంలో..



జానకంపేటలో ఉట్టి కొడుతున్న చిన్నారులు



మంథని గ్రామంలో..



నందిపేటలో..



బోధన్ ఇస్కాన్ భక్తి సెంటర్‌లో ప్రతినిధులు, చిన్నారులు



రుద్రూర్‌లో పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు



గాదేపల్లిలో...



బోధన్‌లో నృత్యాలు చేస్తున్న చిన్నారులు



పలు గ్రామాల్లో శ్రీ కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో చిన్నారులు

ఆధ్యాత్మికం..

శివాలయాల్లో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్/రుద్రూర్: ఆర్మూర్‌లోని నవనాథ సిద్దులగుట్టపై గల శివాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నందీశ్వర మహరాజ్ ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. అలాగే కోటగిరి, రుద్రూర్, పొతంగల్ మండలాల్లోని శివాలయాల్లోనూ భక్తులు పూజలు నిర్వహించారు.

శ్రీచక్రేశ్వర శివాలయంలో..



బోధన్‌రూరల్: పట్టణంలోని శ్రీచక్రేశ్వర శివాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నపూజ, అన్నదానం నిర్వహించారు. సాయంత్రం శివపార్వతుల ఉత్సవ మూర్తులకు పల్లకీసేవ నిర్వహించి ప్రత్యేక హారతి నిర్వహించారు.

రాజరాజేశ్వరాలయంలో అన్నదానం



వేల్పూర్: మండలంలోని మోతె రాజరాజేశ్వర ఆలయం వద్ద సోమవారం గురడిరెడ్డి, గాంధీ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో పూజలు నిర్వహించారు.

సంక్షిప్తం

ఆలయ అభివృద్ధికి విరాళం



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం పిప్రి లింగమయ్య దేవాలయ అభివృద్ధికి రామ్ నోముల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షుడు నోముల రామ చంద్రారెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం రూ.25 వేల విరాళాన్ని అందజేశారు. ట్రస్టు కార్యదర్శి వాసుగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం



మాక్లూర్: కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాజశేఖర్‌ను సోమవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రవి ప్రకాష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, సన్మానించారు.నాయకులు గంట చిన్నయ్య, జైల్‌సింగ్, భరత్, విఠల్ పాల్గొన్నారు.

వేల్పూర్: వేల్పూర్‌కు నూతనంగా వచ్చిన ఎస్సై నాగ్‌నాథ్‌ను దుర్గా ఆటో యూనియన్ సభ్యులు సన్మానించారు. యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కోదండరామ్‌కు..



ఆర్మూర్‌టౌన్: ఎమ్మెల్సీ కోదండరామ్‌ను సోమవారం ఆర్మూర్ చేయువత స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకుడు, ఎంజే ఆస్పత్రి అధినేత మధుశేఖర్, డీవోటీఎస్ వైస్ చైర్మన్ సురేష్ సోమవారం సన్మానించారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సండే స్కూల్ శిక్షణ



వేల్పూర్: మండలంలోని జాన్కంపేట్ చర్చిలో చిన్న పిల్లలకు సోమవారం సండే స్కూల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పాస్టర్లు ఆగస్టిన్, నెహమ్య, ప్రభుదాస్, నోవా, సంఘ పెద్దలు, సండే స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

రహదారికి ఇరువైపులా మొక్కల తొలగింపు



మాక్లూర్: మండలంలోని కల్లేడి నుంచి చిన్నాపూర్ వద్ద బీటీ రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలను కల్లెడి గ్రామానికి చెందిన ప్రళయ్‌తేజ్ సొంత డబ్బులతో తొలగించారు. ఇటీవల ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండటంతో ఆయన సుమారు 5కి కిలోమీటర్ల పొడవునా మొక్కలను తొలగించారు.

అంబేడ్కర్ జాతీయ అవార్డుకు ఎంపిక



బోధన్: బోధన్‌కు చెందిన గోసింగి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంధం రాజేష్ బీఆర్ అంబేడ్కర్ జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. సోమవారం హైదరాబాద్‌లో ఎంపిక పత్రాన్ని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ, రాష్ట్రస్థాయి ప్రతినిధులు అందించినట్లు రాజేష్ తెలిపారు. సెప్టెంబర్ 5న తిరుపతిలో అవార్డులను అందించనున్నట్లు తెలిపారు.

రైతు అభ్యున్నతికి ప్రాధాన్యం ఇవ్వాలి

- ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- కోటగిరి ఏఎంసీ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం

రుద్రూర్ : వ్యవసాయ మార్కెట్ కమిటీలు రైతు అభ్యున్నతికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. కోటగిరిలో సోమవానం ఏఎంసీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర ఆగ్రో ఇండ్రస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి సమక్షంలో కోటగిరి ఏఎంసీ చైర్మన్ హన్మంత్ గైక్వాడ్, వైస్ చైర్మన్‌గా అనిల్, పాలక వర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. పోచారం మాట్లాడుతూ.. బాన్సువాడ నియోజకవర్గంలోని మరో మూడు మార్కెట్ కమిటీలకు త్వరలోనే పాలకవర్గాలు ఏర్పాటవుతాయన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ సీనియర్ కార్యకర్తలకే ఏఎంసీల్లో ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో వందశాతం కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులను ఎన్నుకునేందుకు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ఉండాలని ఉద్బోధించారు. పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న కోటగిరి ఏఎంసీ పాలక వర్గ సభ్యులు

వంద శాతం రుణమాఫీపై దృష్టిసారించాలి

రుద్రూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినవిధంగా రైతు రుణమాఫీ వందశాతం పూర్తి చేసేందుకు వ్యవసాయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కోటగిరిలోని రైతు వేదికలో సోమవారం బాన్సువాడ నియోజకవర్గంలోని 9 మండలాల ఏవో, ఏఈవోలతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. కొందరి వద్ద అసమగ్ర సమాచారం ఉండడంతో అసహనం వ్యక్తం చేశారు. అనంతరం క్లస్టర్ వారీగా సమాచారం తెలుసుకున్నారు. కెనరా బ్యాంకుల్లో రుణమాఫీ కాని జాబితా ఎక్కువగా ఉందని పలువురు రైతులు, ఏఈవోలు తెలియజేశారు. రుణమాఫీ కోసం నిధుల కొరత లేదని, టెక్నికల్ అడ్డంకులు తొలగించి, పొరపాట్లు సరిదిద్ది రుణమాఫీ లైన్ క్లియర్ చేయాలన్నారు. అప్పటి వరకు రైతులకు అందుబాటులో ఉండాలని వ్యవసాయ సిబ్బందికి పోచారం సూచించారు. మరో వారం పది రోజుల్లో ఏర్పాటు చేసే సమీక్ష నాటికి పూర్తి సమాచారంతో ఉండాలని ఆదేశించారు. రాష్ట్ర ఆగ్రో ఇండ్రస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, కామారెడ్డి డీఏవో తిరుమల ప్రసాద్ ఏవో, ఏఈవోలు పాల్గొన్నారు.



కోటగిరిలో సమీక్ష నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి



పెర్కిట్‌లో నివాళులు అర్పిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

ఘనంగా మదర్‌థెరిసా జయంతి

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్ మహిళ ప్రాంగణంలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆర్మూర్ ఆధ్వర్యంలో మదర్ థెరిసా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు ప్రాంగణంలోని మదర్ థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	డిమోంటి కాలనీ (తెలుగు) - 11.35, వెడ్డింగ్ డైరీస్ (తెలుగు) - 2.40, భీమవరం పీఎస్ పరిధిలో - 5.20, ఏలియన్ : రోములస్ (తెలుగు)- 7.45 స్త్రీ - 2 (హిందీ) - 10. 30
స్క్రీన్-2 –	ఏలియన్ : రోములస్ (తెలుగు)- 10.15 ఆయ్ (తెలుగు) - 1.00 తంగలాన్ - 4.05 స్త్రీట్-2 (హిందీ) - 07.25 మారుతినగర్ సుబ్రమణ్యం - 10.40
స్క్రీన్-3 –	యజ్ఞ (తెలుగు) - 10.15 కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 1.05 డిమోంటి కాలనీ -2 (తెలుగు) - 4.20, 10. 30 ఆయ్ - 7.25
స్క్రీన్-4 –	మారుతినగర్ సుబ్రమణ్యం - 12.55 7.00 రేవ్ (తెలుగు) - 4.05 తంగలాన్ (తెలుగు) - 10.05

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాఏషియన్) నిజామాబాద్

స్క్రీన్-1	ఆయ్ (తెలుగు) - 10.20, 4.20, 10.30 తంగలాన్ (తెలుగు) 1.20, 7.20
స్క్రీన్-2	డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.25, 10.20, స్త్రీట్-2 (హిందీ) - 1.30, కమిటీ కుర్రోళ్లు (తెలుగు)-4.30 మారుతీనగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 7.30
స్క్రీన్-3	స్త్రీట్-2 (హిందీ) - 10.20, 10.20, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.20, డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 4.20, డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) 7.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్) నిజామాబాద్

స్క్రీన్-1	స్త్రీట్-2 (హిందీ) -10.00, 4.30, 10.50, కమిటీ కుర్రోళ్లు (తెలుగు) - 1.15, 7.45
స్క్రీన్-2	ఏలియన్ రోములస్ (తెలుగు) - 10.15, ఆయ్ - 1.00, తంగలాన్ - 4.05, స్త్రీట్ -2 (హిందీ) - 7.25, మారుతీనగర్ సుబ్రహ్మణ్యం - 10.40
స్క్రీన్-3	డిమోంటి కాలనీ-2 (తెలుగు) - 10.20, 4.40, 10.30, స్త్రీట్-2 (హిందీ) - 1.25, ఏలియన్ రోములస్ (ఇంగ్లీష్) - 7.45
స్క్రీన్ -4	వెడింగ్ డైరీస్ (తెలుగు)-10.55, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం (తెలుగు) - 1.35, 7.40, రేవు (తెలుగు)-4.45, ఇంద్ర (తెలుగు) - 10.50
దేవి	తంగలాన్ (తెలుగు)
నటరాజ్	కమిటీ కుర్రోళ్లు (తెలుగు)
విజయ్	మిస్టర్ బచ్చన్ (తెలుగు)
లలితామహల్	డబుల్‌ఇస్మార్ట్ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,600	వెండి (కిలో)	90,500
22 క్యారెట్స్	68,635		

– నిజామాబాద్ బిజినెస్

ఆలయానికి ద్వారాల ఏర్పాటు



బాల్కొండ: ముప్కాల్‌లో నూతనంగా నిర్మిస్తున్న శుక్రవారం అమ్మవారి ఆలయానికి సోమవారం ద్వారాలు ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.